క్లుప్తంగా

కషాయంతో సస్యరక్షణ


కషాయం తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయం సిబ్బంది

పూసపాటిరేగ: పంటల సాగులో కషాయం విని యోగించడం వల్ల సస్యరక్షణ జరుగుతుందని ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్‌పీ పి. దుర్గ అన్నారు. మండలంలోని గుంపాం గ్రామంలో కషాయాల తయారీపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కషాయాల వల్ల భూసారం పెరుగుతుందన్నారు. తద్వారా నాణ్యమైన దిగుబడులు వస్తాయని చెప్పారు. కార్యక్రమం లో పలువురు మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా


ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్య కళ, అధికారులు

విజయనగరం రూరల్: బీఎల్‌ఓలు పక్కాగా ఓటర్ల జాబితా రూపొందించాలని విజయన గరం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యకళ అన్నారు. విజయనగరం నియోజ కవర్గంలోని 95వ పోలింగ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఇంటింటి సర్వే పై ఓటర్లను అభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ సంజీవ్‌కుమార్, బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నెల్లిమర్ల రూరల్: మండలంలో చిన్న అన్నవ రంగా పేరొందిన కొత్తపేట వీర వెంకట సత్య నారాయణ స్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు శనివారం వైభవంగా జరిగాయి. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయ అర్చకులు సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి వివిధ రకాల ఫల రసాలతో విశేష అభి షేకాలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

బీఎస్సార్ మూర్తికి నివాళులు


డాక్టర్ బీఎస్సార్ మూర్తి చిత్రపటం వద్ద నివా ళులర్పిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మాజీ ఉపాధ్యక్షుడు, ప్రేమసమాజం అధ్యక్షుడు దివంగత డాక్టర్ బీఎస్సార్ మూర్తి సంతాపసభ ఫూల్‌బాగ్‌లో ఉన్న స్కౌట్స్ శిక్షణ కేంద్రంలో శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ చీఫ్ కమి షనర్ ఈపు విజయకుమార్, కార్యదర్శి వాక చిన్నంనాయుడు, కార్యదర్శి నారాయణమూ ర్తి, తదితరులు ఆయన చిత్రపటానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం ఆయన సేవలను కొనియాడారు. కార్య క్రమంలో స్కౌట్స్ ప్రతినిధులు కనకమహాలక్ష్మి, దుర్గా నాగేశ్వరరావు, ప్రేమ సమాజం మేనే జర్ రమణ, డి. ప్రవీణ్ కుమార్, భాస్కర రావు, మనోహర్, శంకరరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీమా తక్షణ సహాయం అందజేత


మృతుడి భార్యకు నగదు అందజేస్తున్న ప్రసాద్

మెరకముడిదాం: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జమ్ము నాగరాజు శనివారం మృతి చెందారు. ఆయన భార్య వెంకటలక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా మండల జేసీఎస్ కన్వీనర్ కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ రూ.10 వేలు అందజేశారు. మిగిలిన రూ.90 వేలు ఖాతాలో వెంకటలక్ష్మి జమవుతాయని ప్రసాద్ తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన వేలం రేపు

గుర్ల: స్థానిక పోలీస్ స్టేషన్‌లో 14వ తేదీన ద్వి చక్ర వాహనం వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ హరిబాబునాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2021లో సారా తరలిస్తున్న కేసులో ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని పేర్కొ న్నారు. వాహనాన్ని అసిస్టెంట్ ఎక్సైజ్ సూప రింటెండెంట్ సమక్షంలో వేలం వేయనున్నా మని, ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరారు.

17న గజపతినగరంలో..

దత్తిరాజేరు: మండలంలోని ఎస్.భూర్జవలస పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో మద్యం కేసులో సీజ్ చేసిన స్కూటీని ఈనెల 17న గజ పతినగరం సర్కిల్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ రాజేష్ శనివారం తెలి పారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొ నవచ్చని చెప్పారు.

సంక్షేమ పథకాలతో లబ్ధి..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


విజయనగరం: 30వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు


విజయనగరం: లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పేదల జీవితాల్లో వెలుగులు నింపా లనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరం లోని 25వ డివిజన్ రంగాలవీధి రామమందిరం నుంచి శనివారం ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థాని కులు కోలగట్లకు ఘన స్వాగతం పలికారు. కార్యక్ర మంలో భాగంగా కోలగట్ల, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. నాలుగేళ్ల వైఎ స్సార్‌సీపీ పాలనలో ఒక్కో ఇంటికి ఎంత లబ్ధి చేకూ రిందో వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాలకు జమవుతుండడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేయడంతో కోలగట్ల, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లా డుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తు న్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల దళారీల బెడద లేకుండా సంక్షేమ పథ కాలు లబ్ధిదారులకు చేరుతున్నాయని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి వల్ల నగరంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రధాన జంక్షన్లు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నవరత్నాల అమలులో భాగంగా అమ్మఒడి, ఆసరా, చేయూత, వాహనమిత్ర, సున్నావడ్డీ, తదితర అన్ని పథకాలను పక్కాగా అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్ని కల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా, కోలగట్ల వీరభ ద్రస్వామిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు యడ్ల రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడంతో పాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చక్కటి వేదికగా మారిందన్నారు. కార్య క్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదారి రుక్మిణి, జోనల్ ఇన్ చార్జ్ బోడసింగి ఈశ్వరరావు, బుజ్జి పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో ..

విజయనగరం: నగరంలోని 30వ డివిజన్ బొబ్బా దిపేట మదర్ థెరీసా జంక్షన్ నుంచి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ తోగురోతు సంధ్యారాణి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నదీ, పాలనపై ప్రజాభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు మంజూ రుకాని వివరాలు తెలుసుకుని, వారికి పథకాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం డాక్టర్ వీఎస్ ప్రసాద్, నారాయణప్పడు మాట్లాడుతూ, సం క్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం గా నిలిచిందని చెప్పారు.

అభివృద్ధే ధ్యేయం

- ఏపీ శాసనసభా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- 20వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

విజయనగరం: కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు న్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 20వ డివిజన్ శాంతినగర్‌లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షలతో రహదారులు, కాలువల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లా డుతూ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తు న్నారని చెప్పారు. ఇందులో భాగంగా శాంతినగర్‌లో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నాటి కలగా మిగిలిన రహదారులు, కాలువల ఏర్పా టుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు మాట్లాడుతూ, పేదలు ఎక్కువగా ఉన్న తమ డివిజన్ అభివృద్ధిపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల దృష్టి సారించడం గొప్ప విషయమని తెలిపారు. మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిం చారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణమూర్తి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బలోపేతానికి కృషి చేయాలి

- చైర్మన్ ప్రసాదరావు



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రసాదరావు

విజయనగరం ఫోర్ట్ : రెడ్‌క్రాస్ అభివృద్ధికి, నిధులు సమకూర్చడంలో దాతలు, జీవితకాల సభ్యులు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృషి చేయాలని చైర్మన్ కేఆర్‌డీ ప్రసాదరావు అన్నారు. శనివారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో మేనేజింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తనిధి కేంద్రానికి మెడికల్ ఆఫీసర్ నియామకం, ప్రధానమంత్రి జన ఔషధి మందుల షాపులు గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల న్నారు. అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, రక్తనిధి కేంద్రం, ప్రథమ చికిత్స, సంక్షేమ సేవలను బలో పేతం చేయాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో వైస్‌చైర్మన్ రెడ్డి రాజగోపాల్‌నాయుడు, కార్యదర్శి సత్యం, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు


కోలగట్లకు సమస్యలు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు

విజయనగరం అర్బన్: డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీర భద్రస్వామి దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలను మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు తీసుకె ళ్లారు. పీఆర్‌టీయూ విజయనగరం అర్బన్ శాఖ ప్రతినిధులతో కలసి కోలగట్లను శనివారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వం చేసే సర్దు బాటు ప్రక్రియలో ప్రస్తుతం ఉన్న ఎగ్జిస్టింగ్ సర్వీస్ రూల్స్ పాటించాలన్నారు. మిగులు ఉపాధ్యాయు లను సమీపంలో ఉన్న పాఠశాలలలో నియమించే విధంగా ఆదేశాలివ్వాలని కోరారు. అలాగే పలు సమస్యలను కోలగట్ల దృష్టికి తీసుకువచ్చారు. డిప్యూటీ స్పీకర్‌ని కలిసిన వారిలో పీఆర్‌టీయూ విజ యనగరం అర్బన్ కమిటీ ప్రతినిధులు ఆర్‌ఎస్ ప్రసాద్, చిట్టి రామునాయుడు, ఉప్పల శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు


కోలగట్లకు ధన్యవాదాల పత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్ టీయూసీ నాయకులు

విజయనగరం: అత్యవసర సమయంలో సేవ లందిస్తున్న 108 వాహన ఉద్యోగులకు అం డగా నిలుస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఏపీ 108 ఉద్యోగుల సంఘ (వైఎస్సార్‌టీయూసీ) నాయకులు అన్నారు. ఈ మేరకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని శనివారం కలసి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఈ ఏడాది వైఎస్సార్ జయంతి రోజున ఆంధ్రప్రదేశ్ 108 ఎంప్లా యీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు వివ రించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మండలా నికి ఒక కొత్త వాహనాన్ని మంజూరు చేశారని తెలిపారు. దీనివల్ల మరింత మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు. కార్య క్రమంలో సంఘ నాయకులు ఎస్. ఎల్లారావు, ఎం. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి


అమరవీరుని చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు

విజయనగరం రూరల్: మాతృభూమి రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాకోడు గ్రామ సర్పంచ్ పొటి పిరెడ్డి వెంకటరమణ అన్నారు. విజయనగరం మండల పరిధిలోని రాకోడు, జొన్నవలస గ్రా మాల్లో నా భూమి – నా దేశం, నేల తల్లికి నమ స్కారం, వీరులకు వందనం కార్యక్రమం శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామా నికి చెందిన అమరవీరుడు అప్పన్న చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ వెంకటరమణ, పరి శీలన అధికారి మంతెన రామాంజనేయులు మాట్లాడుతూ, ప్రాణాలర్పించిన సైనికులకు దేశ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

శాంతి ర్యాలీ

చీపురుపల్లి: మణిపూర్‌లో మారణకాండను నిరసిస్తూ పాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని, అక్కడ శాంతియుత వాతావరణాన్ని నెలకొ ల్పాలని డిమాండ్ చేశారు. చీపురుపల్లి, గరి విడి, గుర్ల, మెరకముడిదాం మండలాలకు చెం దిన పాస్టర్లు, జిల్లా మైనారిటీ పట్టభద్రుల అధ్యక్షుడు ఆశాజాన్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి


ఏపీ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోలగట్ల

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజ లకు చేరువ కావడంలో ఉద్యోగుల పాత్ర ఎనలేని దని.. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉం దని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ నెల 21, 22వ తేదీల్లో విజయవాడ వేదికగా జరగనున్న ఏపీ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 21వ రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని కోరుతూ కోలగట్లకు ఆ సంఘ నాయకులు శని వారం ఆహ్వానం పలికారు. తొలుత కోలగట్ల చేతు లమీదుగా మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్ట ర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధిలాంటి వారిని, వారికి ఏం సహాయం కావా లన్నా చేయడానికి తాను ముందుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, జిల్లా అధ్యక్షుడు జె.ముర ళి, కార్యదర్శి ఎ.సురేష్, కోశాధికారి సుధాకర్, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి గిరిజనుల సమస్యలు


డీవీజీ శంకరరావును శంకరరావును అభినందిస్తున్న గిరిజన సంఘాల ప్రతినిధులు

విజయనగరం అర్బన్: ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావును పలు గిరిజన సంఘాల ప్రతినిధులు శనివారం అతని స్వగృహంలో కలి శారు. ముందుగా ఆయన్ను అభినందించారు. అనంతరం గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమ స్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై శంకర రావు స్పందిస్తూ, ఆయా సమస్యలను సత్వరమే కమిషన్ స్పందిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజనుల సమ స్యలు తెలుసుకుంటానని చెప్పారు. ఏ సమస్యనైనా ఆధారాలతో తనకు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


బీసీ హాస్టల్‌లో జెండా ఎగురవేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) 87 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలు సాధించి..88వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల శనివారం ఆవిర్భావ దినో త్సవం నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక బీసీ, ఎస్సీ హాస్టల్స్‌లో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆవి ర్భావ దినోత్సవం నిర్వహించారు. అనంతరం అమర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముం దుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రంగరాజు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. సునీల్, ఎన్. నాగభూషణం, జిల్లా నాయకులు గౌరీశంకర్, సుమన్, భరద్వాజ్, బి. వాసు, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కుటుంబానికి పరామర్శ


పైడితల్లినాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి బొత్స, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మాజీ ఎంపీ కొండపల్లి పైడితల్లినా యుడు భార్య చినఅప్పయ్యమ్మ ఇటీవల మృతిచెం దారు. మండ ల కేంద్రంలోని ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ


తెట్టంగిలో మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధి సిబ్బంది

గుర్ల/మెరకముడిదాం: మొక్కలతోనే మానవ మను గడ ముడిపడి ఉందని, భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని వైఎ స్సార్‌సీపీ నాయకులు అన్నారు. 'నాభూమి–నాదే శం' కార్యక్రమంలో భాగంగా గుర్ల మండలంలోని తెట్టంగి, మెరకముడిదా మండలంలోని బిళ్లలవలస గ్రామంలో నాయకులు జమ్ము స్వామినాయుడు, టి.నరసింహవర్మ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. అనంతరం 'నాభూమి–నాదేశం' శిలాఫల కాలను ఆవిష్కరించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక నాయకులు జమ్ము లచ్చన్న, ఆ గ్రామాల పెద్దలు, ఉపాధి అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్

- ఏయూ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభాకర్


అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకర్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయనగరం: గ్రంథాలయ ఉద్యమంలో అయ్యంకి వెంకట రమణయ్య తర్వాత ఆ స్థాయిలో పనిచేసిన ఎస్.ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రానికి గుర్తిం పు, రూపురేఖలు తీసుకువచ్చారని ఏయూ గ్రంథా లయ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ప్రభా కర్ అన్నారు. రంగనాథన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక గురజాడ విద్యాసంస్థలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏపీ గ్రంథాలయ సంఘ జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ ప్రభాకర్ మాట్లాడుతూ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో అప్పటి ఉప కులపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కోరిక మేరకు లక్ష పుస్త కాలకు రంగనాథన్ కేటలాగ్ తయారు చేశారన్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో లైబ్రరీ సైన్సెస్‌లో బ్యాచ్ లర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీలను ప్రారంభించిన ఘనత రంగనాథన్‌కే దక్కుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రభాకర్‌ను లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, గురుప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ స్వరూప, ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఎం. సుభద్రాదేవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

చీపురుపల్లి: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలను పట్టణం లోని జి.అగ్రహారం గ్రామీణ గ్రంథాలయంలో ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటా నికి ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, పాఠ కులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అరి ్పంచారు. అనంతరం రమణ మాట్లాడుతూ గ్రంథా లయ శాస్త్రం అభివృద్ధికి రంగనాథన్ ఎంతో కృషి చేశారని చెప్పారు. గ్రంథాలయాలను సద్వినియో గించుకోవాలని, పుస్తక పఠనం అలవాటు చేసుకో వాలని విద్యార్థులకు సూచించారు.

సర్వే పనుల పరిశీలన


సంకుపాలెంలో సర్వేరాళ్లు పాతే పనులను పరిశీలిస్తున్న ఆర్డీఓ అప్పారావు

చీపురుపల్లి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా భూరీసర్వే పూర్తయిన మండలంలోని సంకుపాలెం గ్రామంలో సర్వే రాళ్ల పాతే పనులను ఆర్డీఓ ఎం.అప్పారావు శనివారం పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే సిబ్బం దితో మాట్లాడుతూ భూరీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే రాళ్ల ఏర్పాటు పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు నిర్దేశించిన సరిహద్దుల ప్రకారం రాళ్ల పాతాలన్నారు. తహసీల్దా ర్ ఎం.సురేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

చీపురుపల్లి: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని బెజ్జిపురం యూత్ క్లబ్ నేతృత్వంలో పట్టణంలోని బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 'బాలలకు అందుబాటులో న్యాయం' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలి చిన విజేతల పేర్లను ప్రకటించారు. వీరికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహు మతులు అందజేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ రాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా సంక్షేమ పథకాలు

జామి: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో వృద్ధులకు సీఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని డిప్యూటీసీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర ఓఎస్‌డీ బీల వాణిప్రసాద్ అన్నారు. తన తల్లి ల క్ష్మీనారయణమ్మ వర్ధంతి సందర్భంగా మండలంలో అట్టాడ గ్రామంలో శనివారం బీఎస్‌ఆర్ ఆశ్రమంలో వృద్ధులకు వస్త్రాలను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్య క్రమంలో వీఎస్‌ఎన్ కుమార్, బుద్ధరాజువర్మ, ఇప్పలవలస గోపి పాల్గొన్నారు.